కరీంనగర్
సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 30 డిసెంబర్ 2023 | 9 పేజీలు

# “సూర్య” కథనానికి స్పందన

**- లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్ డబ్బులు జమ చేసిన అధికారులు**

**- సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన పెన్షన్ లబ్ధిదారులు**

**సూర్య ఎఫెక్ట్**

**సూర్య, రాయికల్**

ఈనెల 28న సూర్య దినపత్రికలో “ఆసరా” అందకపాయే “చేయూత” నివ్వకపాయే, రెండు నెలలు పూర్తికావస్తున్న లబ్ధిదారులకు అందని పెన్షన్లు” అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,పెన్షన్ లబ్ధిదారు లైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు,వివిధ వ్యాధిగ్రస్తుల బ్యాంకు ఖాతాల్లో (మిగతా 2లో)







# ఏకగ్రీవమైె.. ఏం లాభం..

- పంచాయతీ నజరానా ఇప్పట్లో అందేనా..?
- మరో 33 రోజుల్లో ముగుస్తున్న పంచాయతీల గడువు
- రావాల్సిన నిధులు రూ.60 లక్షలు
- మండలంలో 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

**సూర్య కోనరావుపేట**

గ్రామ పంచాయతీ ఎన్నికల ముందు ఏకగ్రీవాల కోసం ప్రభుత్వం హడావుడి చేసిన ప్రోత్సాహక నిధులు మాత్రం అందించకపోవడంపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి.ప్రభుత్వం కనీసం నిధులు ఇస్తుందా లేదా అనే విషయమై కూడా స్పష్టత లేకుండానే ఐదేళ్లు గడిచిపోనున్నాయి. జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీల్లోని సర్పంచులు, వార్డు సభ్యులకు ఉప ఎన్నికలు కూడా నిర్వహించలేకపోయారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులతో గ్రామపంచాయతి కార్యాలయము పల్లెల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏదో సమయంలో నిధులు విడుదలవుతాయని ఏకగ్రీవపంచాయతీ పాలకవర్గాలు దాదాపు మూడు నెలలు తక్కువ ఐదేళ్లుగా ఎదురు చూస్తునే ఉన్నాయి. 2 లో

## తప్పిపోయిన మైనర్ అమ్మాయిని తండ్రికి అప్పగింత

**● 36 గంటలలోనే కేసును ఛేదించిన పోలీస్‌లు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తప్పిపోయిన మైనర్ అమ్మాయి కథ సుఖాంతమైంది.తప్పిపోయిన అమ్మాయిని 36 గంటలలో కనుకొని తండ్రికి అప్పగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో కరీంనగర్ రూరల్ ఏసిపి కరుణాకర్ రావు మాట్లడుతూ కరీంనగర్ లోని విద్యారణ్యపురి రోడ్ నెంబర్ త్రీ కి చెందిన కనుకుంట్ల నర్సింహం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు తన కూతురు కనుకుంట్ల వసిష్ఠ(12) పెద్దపల్లి లోని తన అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్లి తిరిగి కరీంనగర్ లోని వారి ఇంటికి వస్తు మంచిర్యాల చౌరస్తా, కరీంనగర్ లో దిగవలసిన అమ్మాయి, పొరపాటున బై పాస్ రోడ్, బొమ్మకల్ గ్రామా (మిగతా 2లో)



## నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు..

**- అధికారుల సమన్వయ లోపం - నిరుపయోగంగా మనబడి నీటి సంపులు**

**- విద్యార్థులకు తప్పని నీటి తిప్పలు**

**సూర్య, రాయికల్**

గత ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా మన ఊరు మనబడి,మన బస్తి మన బడి కార్యక్రమాన్ని చేపట్టి లక్షల నిధులు కేటాయి ంచగా,అధికారుల సమన్వయ లోపం, కాంట్రాక్టర్ల అవగాహన లోపంతో పలు పాఠశాలల్లో నిర్మించిన నిర్మాణాలు నిరుపయోగంగా మారాయి. దీనికి తార్కా నమే రాయికల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథ మిక,ఉన్నత,ఉర్దూ పాఠశాలలో మనబడి మనబస్తీ పథ.కంలో భాగంగా నిర్మించి నిరుపయోగంగా ఉన్న నీటి సంపులు.గత ప్రభుత్వం రాయికల్ మున్సిపల్ పరిధిలోని ఒకే కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథ మిక, ఉన్నత బాలుర,బాలికలు మరియు ఉర్దూ పాఠశా లలో మన బస్తి మనబడి కార్యక్రమాన్ని పూర్తి చేసేం దుకు అత్యధిక నిధులు కేటాయించి,పైలెట్ ప్రాజెక్టుగా నిర్మాణ పనులు పూర్తిచేసింది.దీని కనుగునంగానే జిల్లా ఉన్నతాధికారులు సైతం ప్రభుత్వ పాఠశాలలను పలుమా ర్లు తనిఖీలు చేసి, (మిగతా 2లో)





# ఏకగ్రీవమై... ఏం లాభం..!

***(మొదటి పేజీ తరువాయి)***

పంచాయతీల నిధులు సరిపోక నిర్వహణ వ్యయంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ కానుండడంతో సర్పంచులకు కొంత ఊరట కలగనుంది.శాసనసభ ఎన్నికల సమయంలోనైనా ప్రోత్సాహక నిధులు విడుదల అవుతాయనే సర్పంచుల ఆశ ఆవిరైపోయింది. 2019లో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో కోనరావుపేట మండలంలో 28 పంచాయతీలకు గాను 6 చోట్ల పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందుకు వాటికి రూ.60 లక్షల ప్రోత్సాహక నిధులు మంజూరు చేయాల్సి ఉండగా,నేటికీ అందకపోవడంతో పాలకవర్గం ఏ అభివృద్ధి పనులు చేయలేకపోతోంది. కోనరావుపేట మండలంలో గోవింద రావుపేట తండా,కమ్మరిపేట తండా ,సేవాలాల్ ఊరు తండా, జై సేవాలాల్ భూక్యారెడ్డి తండా, అజ్మీరా తండా,వట్టిమల్ల (గొల్లపల్లి) గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. గతంలో గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహం కిందప్రభుత్వం రూ.7 లక్షలు అందజేస్తే దీనిని తెలంగాణ ప్రభుత్వరూ.10లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి అదనంగా ఎమ్మెల్యేనిధులు కూడా కేటాయిస్తామని హామీఇచ్చారు. ఎమ్మెల్యే నిధులు కేటాయింపులు కొంత మేరకు ఆశాజనకంగానే ఉన్నా 10లక్షల ప్రోత్సాహం కోసం ఎదురుచూడకతప్పడం లేదు. అప్పటి పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గ్రామాల అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల నుంచి భారీగానిధులను విడుదల చేయించారు. నియోజకవర్గంలో బ్రిడ్జిలు,రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటివే కాకుండా పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిలు చెల్లింపులతో పాటు స్థానిక అభివృద్ధి పనులకు మాత్రం సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులురాకపోవడంతో సర్పంచులు ఆందోళనలు చేశారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేస్తే నెల రోజుల్లో అభివృద్ధి పనులు చేసిన వాళ్లమవుతామని సర్పంచులు భావిస్తున్నారు.

# నిర్మించారు..నిరుపయోగంగా వదిలేశారు.

***(మొదటి పేజీ తరువాయి)***

మనబడి అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసేందుకు కృషి చేసినప్పటికీ,వివిధ శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల,కాంట్రాక్టర్ల అవగాహన లేమి వల్ల పాఠశాలలో నిర్మించిన పలు నిర్మాణాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. గత ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా విద్యార్థులకు మంచినీటి సౌకర్యం భోజన శాల వంటి కార్యక్రమాలు చేపట్టి లక్ష్యాల నిధులు కేటాయించింది. కాగా పెట్టి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు హడావుడిగా నామమాత్ర పనులు చేపట్టి, అసంతృప్త పనులు చేసి చేతులు దులుపుకున్నారు. వీరికి తోడు సంబంధిత పనుల పర్యవేక్షణ అధికారుల సమన్వయ లోపం వల్ల అట్టి నిర్మాణాలు నిరుపయోగంగా నిలిచిపోయాయి. రాయికల్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించేందుకు ఒకే కాంప్లెక్స్ పరిధిలో నాలుగు పాఠశాలలో నాలుగు నీటి సంపులను నిర్మించేందుకు లక్షల నిధులు కేటాయించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు హడావుడిగా అసంతృప్తిగా పనులు చేసి వదిలిపెట్టారు. నీటి నిల్వ కోసం పెద్ద ఎత్తున నీటి సంపు,అలాగే విద్యార్థుల త్రాగు నీటికి కుళాయిల సంపులు నిర్మించారు.కానీ నిర్మాణాలను విద్యార్థులు వినియోగించేందుకు మాత్రం నీటి సౌలభ్యాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. నీటి సంపులను నీటితో నింపేందుకు బోర్వెల్ ఏర్పాటు, మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేయాల్సి ఉండగా,అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో నీటి సంపులు నిరుపయోగంగా మారిపోయి విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.గతంలో జిల్లా అధికారుల సైతం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీటి సౌకర్యం త్రిక కట్టిన పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో నీటి సంపులు నిరుపయోగంగా మారిపోయాయి.

**అధికారుల సమన్వయ లోపం.. విద్యార్థుల అవస్థలు.**

జిల్లా యంత్రాంగం ఒకే పాఠశాల సముదాయంలో ఉండి,రాయికల్ మండల వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టుగా నిధులు కేటాయించి,పనులు చేపట్టిన మన బడి పథకం అధికారుల సమన్వయ లోపం వల్ల ఆబాసు పాలు అవుతున్నది. లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి సంపుల పర్యవేక్షణ చూడాల్సిన ఇరిగేషన్,మిషన్ భగీరథ,గ్రామీణ నీటిపారుదల శాఖల అధికారుల సమన్వయ లోపం వల్ల పాఠశాలలో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం లక్షలు వెచ్చించినప్పటికీ,నీటి వసతిని సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు



వినవస్తున్నాయి.త్రాగునీటి కోసం విద్యార్థులు బయట నుండి తీసుకువచ్చే శుద్ధ జలం పైన ఆధారపడి ఉన్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి సంపులు అధికారుల సమన్వయ లోపం కాంట్రాక్టర్ల అవగాహన లేమితో నిరుపయోగంగా ఉండడం పట్ల అధికారులు పట్టించుకోకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై ఇరిగేషన్ శాఖ డీఈ భాస్కర్ ను వివరణ కోరగా మనబడి కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తి చేశామని నీటి సంపుల పర్యవేక్షణ మిషన్ భగీరథ, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు చూసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే మిషన్ భగీరథ శాఖ అధికారులను వివరణ కోరగా తమ శాఖ పరిధి కాదంటూ వివరణ ఇచ్చారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, నిరుపయోగంగా ఉన్న నీటి సంపులను వినియోగంలోకి తీసుకువచ్చే చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రజల వద్దకు పాలనఅందించడమే ప్రజా పాలనలక్ష్యం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**

ప్రజల వద్దకు పాలన ను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన రూప కల్పన చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు శుక్రవారం మల్యాల మండలంలోని ముత్యంపేట తక్కలపల్లి నూకపల్లి గ్రామాల లో ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకున్నామని అన్నారు ప్రజా పాలన కార్యక్రమం లో మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి చేయూత ఇందిరమ్మ ఇండ్లు పథకాల కింద దరఖాస్తులను ప్రజా పాలన కార్యక్రమంలో ఈనెల 6 వరకు సమర్పించాలని ఎమ్మెల్యే తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి



బాధ్యతాయుతంగా గ్యారంటీ పథకాలు అందజేస్తామని 6 గ్యారంటీ పథకాలలో ఇప్పటికే ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలు అమలు చేశామని అన్నారు మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. అనంతరం మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో 24 మంది లబ్ధిదారులకు ఎమ్మె ల్యే మేడిపల్లి సత్యం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దివాకర సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి మారంపల్లి సరోజన గంగాధర్ గొడుగు కుమారస్వామి రౌతుగంగ మహేశ్వరి రవి గడి కొప్పుల రమేష్ కట్కూరి తిరుపతిమార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి తహసిల్దార్ మునిందర్ ఎంపీడీవో వెంకటేష్ మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి యువజన మండల అధ్యక్షుడు నేరెళ్లసతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి కటకం వినయ్ శనిగారపు తిరుపతి దిండు ప్రవీణ్ మర్రి లక్ష్మణ్ కంచర్లలక్ష్మణ్ చారినక్క అనిల్ దూడం రామాంజనేయులు తాళ్ల హరినాథ్ వెల్మ కృష్ణారెడ్డిసుల్తాన్ సుదర్శన్ కడువ సురేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## "సూర్య" కథనానికి స్పందన

***(మొదటి పేజీ తరువాయి)***

రూ.2016 చొప్పున, వికలాంగుల ఖాతాల్లో రూ.3016 చొప్పున జమ చేశారు.పెన్షన్లు రాక తాము పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం,జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన "సూర్య" దినపత్రికకు పెన్షన్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పిపోయిన మైనర్ అమ్మాయిని తండ్రికి అప్పగింత

***(మొదటి పేజీ తరువాయి)***

శివారు వద్ద దిగినదని పిర్యాదు చేయగా, ఇట్టి విషయమున కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుట ప్రారంభించినారని తెలిపారు. కరీంనగర్ రూరల్ ఎ.సి.పి కరుణాకర్ రావు అద్వర్యం లో ప్రదీప్ కుమార్ ఇన్స్పెక్టర్ నాలుగు టీం లను ఏర్పాటు చేసి వారిని సీసీ ఫ్యూటేజ్ కుణ్ణముగా పరిశీలించి, అట్టి ఏరియా లో ఉన్న ఆటో డ్రైవర్ లను అడిగి వివరములు సేకరించమని కరీంనగర్,వరంగల్, జగిత్యాల, సికింద్రాబాద్ లలో వెతకమని నాలుగు టీం లను పంపడం జరిగింది.ఆ తరువాత అట్టి అమ్మాయి ఫోటో తో ఉన్న వివరములను ప్రెస్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లకు, సోషల్ మీడియా నందు పోస్ట్ చేయడం జరిగింది. అమ్మాయి గురించి వెతుకుతుండగా, అట్టి అమ్మాయి బస్‌లోలో తిరుగుతున్నట్లు తెలియగ, అట్టి సీసీ ఫుటేజీ లు ఆధారముగా ఆమె వేసుకున్న డ్రెస్ ఆధారముగా బస్టాండ్ లలో వెతుకుతూ కండక్టర్స్ , డ్రైవర్స్ ను అడుగుతూ విచారణచేస్తుండగా గురువారం రాత్రి సమయంలో సికింద్రాబాద్ బస్టాండ్ లో అమ్మాయి పోలీస్ వారికీ దొరికింది.పోలీస్ విచారణలో అట్టి అమ్మాయి హాస్టల్ కు వెళ్లడం ఇష్టం లేక తన అమ్మమ్మ ఇంటి నుండి బస్సు లో బయలుదేరి బొమ్మకల్ గ్రామ బై పాస్ వద్ద దిగి బస్ లో సికింద్రాబాద్‌కు వెళ్ళినది. అయితే ఆమెకు బస్ ఫ్రీ అయినందున, ఆమె బస్ లోనే జగిత్యాల, వరంగల్,సికింద్రాబాద్, సిద్దిపేట, నిజామాబాద్ లలో తిరుగుతూ చివరగా గురువారం రాత్రి సమయంలో ఆమె సికింద్రబాద్ కు చేరుకోగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.కేసు దర్యాప్తులో శ్రమించిన పోలీసు సిబ్బందిని ఏసిపి అభినందించారు.

## సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ పర్యటన

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు శుక్రవారం సిరిసిల్ల నియోజకవర్గం లో పర్యటించారు.ఉదయం సంజీవయ్య నగర్ లో ఏర్పాటుచేసిన రాజన్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన కేటీఆర్, కౌన్సిలర్ వేముల రవి నూతన గృహప్రవేశం సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు సిరిసిల్ల సాయి కృష్ణ - రచన నూతన దంపతులకు కేటీఆర్ ఆశీస్సులు అందజేశారు. మధ్యాహ్నం బిఆర్ఎస్ పార్టీ పట్టణ కోశాధికారి మాజీ కౌన్సిలర్ దార అశోక్ ను పరామర్శించారు . దార అశోక్ తండ్రి ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కౌన్సిలర్ రాపల్లి దినేష్ తల్లి చిత్రపటానికి, రెండవ వార్డ్ అధ్యక్షులు పత్తిపాక రఘునందన్ తండ్రి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. కేటీఆర్ వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ జిందాం కళా చక్రపాణి,పలువురు కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## ప్రజా పాలనకు విశేష స్పందన

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేయాలనే ధృఢ సంకల్పంతో శుక్రవారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు, ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్క లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలను ముందుగానే చేయడం ఎంతో సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గిరవేన సాయిలు, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, గంగాడి రాజిరెడ్డి, వంగల కొండల్ రెడ్డి, కోమల్ రెడ్డి, సతీష్ యాదవ్, అనిల్ రెడ్డి, వార్డు మెంబర్ కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సతీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం దరఖాస్తులు ఉచితం

## - డబ్బులకు అమ్మితే కఠిన చర్యలు - మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

సూర్య, చొప్పదండి

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణంలోని 1, 2, 3, 4, 5, 6, 14వార్డులలో మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ ఆధ్వర్యంలో అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం స్పెషల్ ఆఫీసర్ నరేందర్ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు.ఇప్పటి వరకు 1476 అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం దరఖాస్తు ఫారాలను పట్టణ ప్రజలకు మున్సిపల్ సిబ్బంది ఉచితంగా అందిస్తారని ఎవరు కూడా డబ్బులు పెట్టి



కొనకూడదని తెలియజేసారు. అలాగే మున్సిపల్ శాఖ అనుమతి లేకుండా దరఖాస్తు ఫారాలను అధిక ధరలకు ఎవరైనా విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాంటి వారు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నూతన రేషన్ కార్డు, మహాలక్ష్మి పథకం ప్రతి నెల 2500 ఆర్థిక సహాయం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 5లక్షల ఆర్థిక సహాయం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, చేయూత పథకం ద్వారా అన్నిరకాల పెన్షన్లు మొదలగు పథకాలను పట్టణ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్, మున్సిపల్ ఏఈ రాజేశం, వార్డు కౌన్సిలర్లు మహేశుని సంధ్య, చేపూరి హేమ, బిజిలి అనిత, వడ్లూరి గంగరాజు, నలుమాచు జ్యోతి నాయకులు నలుమాచు రామకృష్ణ, చేపూరి సత్యనారాయణ, వార్డు ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా గొర్రెల పెంపకందార్ల సహకార యూనియన్ పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా యూనియన్ ఏర్పాటు చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి నరేందర్ ను కలిసి గ్రామాల ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సొసైటీ అధ్యక్షులు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం (జి ఎం పి ఎస్ ) జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ (నేదునూర్ సహకార సంఘం అధ్యక్షుడు) మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు నవంబర్ 2022 నుండి ఎన్నికలు నిర్వహిస్తున్నారు ఇప్పటికీ 88 సంఘాల కు ఎన్నికలు పూర్తి అయ్యాయని ఎన్నికల ప్రక్రియలో మరో 26 సంఘాలు ఉన్నాయని అన్నింటినీ కలిపి జిల్లా సహకార యూనియన్ ఏర్పాటు చేయాలని శుక్రవారం రోజున పశు సంవర్ధక శాఖ అధికారి బి నరేందర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2019 వ సంవత్సరం నుండి జిల్లా సహకార యూనియన్ పాలకవర్గం ఎన్నికలు జరగలేదని అప్పటి నుండి ప్రత్యేక అధికారి పాలనలో కొనసాగుతోందని గ్రామాల్లో సొసైటీ అధ్యక్షుల సాధక బాధకాలు పట్టింపు కరువైందని మెజార్టీ సంఘాలకు ఎన్నికలు పూర్తి అయినాయి కాబట్టి వెంటనే జిల్లా యూనియన్ పాలకవర్గం ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గానికి యూనియన్ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘాల అధ్యక్షులు దాడి ఆంజనేయులు, చిగుళ్ల కొమురయ్య,పుట్ట కొమురయ్య,వంబాల లక్ష్మన్,బనుక తిరుపతి,చిమ్మల మహేష్,చెన్నవేణి అనిల్, పాశం వేణు,బొమ్మెన పరుశరాములు,జినుక కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలలో రాణించిన అల్ఫోర్స్ విద్యార్థి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



రేకుర్తిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్స్ విద్యార్థి జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించడంపట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభినందించారు. ఈ నెల 5వ తేదీన జోగులాంబ గద్వాల్ జిల్లాలో నిర్వహింపబడిన యస్.జి.యఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో అండర్-17 విభాగంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విక్రాంత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చూపాడని హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విశేష ప్రతిభను కనబర్చడమే కాకుండా మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్నాడని హర్షం వ్యక్తం చేస్తు భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేసి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు.విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే

సూర్య, బీర్పూర్

బీర్పూర్ మండలం కోల్వాయ్ రామాలయం కళ్యాణ మంటపం లో బి అర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే గా రెండవ సారి గెలిచి మండలానికి మొదటి సారి వచ్చిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు శాలువా తో సత్కరించి ,నాగలిని బహూకరించారు.



## 2008 డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి

### - సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి

### - 2008 డీఎస్సీ అభ్యర్థులు చాడకు వినతి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2008లో నిర్వహించిన డీఎస్సీలో క్వాలిఫై అయిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారికి తీరని అన్యాయం జరిగిందని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు.2008 డీఎస్సీ అభ్యర్థులు శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ కు వచ్చి సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి కి వినతి ఇచ్చారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లా డుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో 2008 సంవత్సరం లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డీఎస్సీ నిర్వహించిందని, అందులో క్వాలిఫై అయిన నిరుద్యోగులకు అనివార్య కారణాల వల్ల ఉద్యోగాలు ఇవ్వకు ండా తాత్కాలిక బ్రేకప్ పేరుతో నిలిపివేయడంతో వారంతా హై కోర్టు కు వెళ్లారని, నాడు తాను ఎమ్మెల్యే గా,సీపీఐ ఫ్లోర్ లీడర్ గా ఉన్న సమయంలో వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చాలా ప్రయత్నం చేసినప్పటికీ వారికి న్యాయం జరగలేదని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవత్వంతో ఆలోచించి 2008 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చాడ వెంకటరెడ్డి కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో భూక్య తిరుపతి నాయక్, సమిత,జలపతి రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్ ఉన్నారు.

## పిల్లలకు భవిత సెంటర్లో ఫిజియోథెరపీ

సూర్య,చొప్పదండి

చొప్పదండి పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లో శుక్రవారం ఫిజియోథెరపీ ని నిర్వహించారు. ఈ మేరకు ఫిజియోథెరపిస్ట్ విజయలక్ష్మి క్షుణ్ణంగా పరిశీలించి ఫిజియోథెరపీ చేశారు.ప్రతి శుక్రవారం అంగవైకల్యం కలిగిన వారికి భవిత సెంటర్లో ఫిజియోథెరపీ అందుబాటులో ఉంటుందని మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ తెలిపారు. భవిత సెంటర్లో ప్రత్యేక శిక్షణ కలిగిన ఉపాధ్యా యులు పెద్ది శ్రీనివాస్ కట్టే కోల పద్మలు విద్యార్థులకు పలు అంశాలపై మాన సిక సామర్థ్యాలను పెంపు చేసేందుకు కృషి చేస్తున్నారని సూచించారు. ప్రతి శు క్రవారం ఫిజియోథెరపీ అందుబాటులో ఉంటుందని అంగవైకల్యం కలిగిన పిల్లలతల్లిదండ్రులు తమ పేరు నమోదు చేసుకొని ఈ సేవలను వినియో గించుకోవాలని కోరారు. ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను వినియోగి ంచుకొని పిల్లలకు ఉన్న మానసిక రుగ్మతలను అంగవైకల్య రుగ్మతలను దూరం చేయాలని సూచించారు.తల్లిదండ్రులు కూడా కొంత శ్రద్ధ చూపాల న్నారు. చొప్పదండిసెంటర్లో వారు అందిస్తున్న సేవలను ఆయన అభినం దించారు.



## రాములవారి అక్షింతల శోభాయాత్ర

సూర్య, తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి



తిమ్మాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో అయోధ్య రామాలయ నిర్మాణం తీర్థ ట్రస్ట్ ద్వారా నుస్తులాపూర్ శివాలయానికి వచ్చిన రాములవారి అక్షింతలను వితరణ కమిటీ పర్యవేక్షణ అధ్యక్షులు బోనాల మోహన్, కమిటీ సభ్యులు,మల్లాపూర్ గ్రామానికి తీసుకు వచ్చి గ్రామ భక్త జనులు, ఉపసర్పంచ్ పాల్గొనగా గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి గ్రామ హనుమాన్ దేవాలయంలో భద్రపరచడం జరిగింది. అట్టి అక్షింతలను తేది 01/01/2024 నుండి 15/01/2024 ప్రతి కుటుంబానికి వితరణ కమిటీ సభ్యులు వితరణ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

సూర్య, గన్నేరువరం



గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్లో ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణలో మానకొం డూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ పాల్గొన్నారు. కార్యక్రమ ంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారా యణ మాట్లాడుతూ ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని చిట్టచివరి పేదవాని వరకు ప్రతి ఒక్కరికి అభయ హస్తం ద్వారా పథకాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ దినోత్సవ పరేడ్ కు సెయింట్ జార్జ్ విద్యార్థి ఎంపిక

సూర్య,కరీంనగర్ రూరల్



2024 జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవ పరేడ్ కి కరీంనగర్ లోని సెయింట్ జార్జ్- సీబీఎస్ఈ విద్యార్థి జె. చరణ్ ఎంపికైనట్లు చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని చైర్మన్ .పి. ఫాతిమా రెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జె. చరణ్ 2024న జరిగేటువంటి పరేడ్ కి ఎంపికవ్వడం జరిగిందని తెలుపుటకు హర్షిస్తున్నామని అన్నారు. ఈ ఎంపికకు ఎన్సిసి వారు నిర్వహించినటువంటి ఏడు దశల ట్రైనింగ్ లలో ముందుండి అత్యద్భుతమైన ప్రదర్శన కనబరిచాడని తెలిపారు.మేము గత సంవత్సరం ఎన్ సిసి ప్రారంభించామని ఇది మా మొదటి బ్యాచ్, మొదటి బ్యాచ్ నుండి ఢిల్లీలో జరిగేటువంటి రిపబ్లిక్ డే పరేడ్ కి స్థానం పొందడాన్ని హర్షిస్తున్నామని అన్నారు.9%% బెటాలియన్ నుండి ఈ సంవత్సరం పరేడ్ కు కల్చరల్ విభాగం నుండి కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఎంపిక చేయబడ్డారని. వారిలో శ్రీచరణ్ ఒకరు అని వాఖ్యానించారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన మేయర్

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ లోని 33 వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు డివిజన్ కు చెందిన పలువురికి గత తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం అందించిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఆడ బిడ్డ పెళ్లి కొసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష నూట పదహారు రూపాయలు అందించిన చెక్కులను 33 వ డివిజన్ కు చెందిన ముగ్గురికి అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ప్రతి ఇంటి బిడ్డను తెలంగాణ ఆడ బిడ్డగా బావించి అధినేత కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీముభార్ పథకం ద్వారా అందరికి అండగా నిలిచారని తెలిపారు. అధినేత కేసీఆర్ ఆయురారోగ్యాలతో జీవించేలా ఆడబిడ్డ లు దీవెనలు అందించాలని కోరారు.

## మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం

సూర్య, జమ్మికుంట



జమ్మికుంట మున్సిపాలిటీలో ముసలం పుట్టింది 20 మంది కౌన్సిలర్లు చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానం అందించారు జమ్మికుంట నుండి ఒక ప్రైవేటు బస్సులో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరి డిఆర్ఓ కు వినతి పత్రం ఇచ్చిన కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ రేస్ లో పొనగంటి మల్లయ్య ఉన్నట్లు సమాచారం రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఒక్కసారిగా జమ్మికుంటలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి జిల్లా కలెక్టర్ కూడా వినతి పత్రం ఇచ్చేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు వేచి ఉన్నారు. కలెక్టర్ అందుబాటులో లేనందున శనివారం వినతి పత్రం ఇచ్చే అవకాశం ఉంది

# స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి వివేకానంద స్వామి అని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. పట్టణ %ాఖచీ=% డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వివేకానంద స్వామి జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా యువజన సర్వీసుల, క్రీడా శాఖ అధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు 2024 ముగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు



బహుమతులు ప్రదానం చేసిన డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, కల్చరల్ ఆక్టివిటీ లో భాగస్వాములు కావడం గెలుపు కన్నా చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లా కేంద్రంలో రెండు హాస్టల్ లు,ఒక ఆడిటోరియం, ఉమెన్స్ కళాశాల మంజూరు అయిందని, 25 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి పూర్వ విద్యార్థి చదువుకున్న కళాశాల కు కొంత సహాయకంగా ఉండాలని, జగిత్యాల పట్టణం విద్య, వైద్యానికి ఒక హబ్ లా మారిందన్నారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని విద్యార్థులు వారి వారి రంగాల్లో రాణించాలని,అందులో నైపుణ్యం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్ ,జిల్లా యువజన, క్రీడా అధికారి రవి కుమార్, రాజేంద్ర ప్రసాద్,సతీష్,అనిల్ రావు, వేను ,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి నర్సింగ రావు

**సూర్య,కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉందని ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించిన,ప్రజలకు మేలు చేసే విషయంలో ఇబ్బంది పెట్టిన సహించేది లేదని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ప్రజాపాలన సభల్లో భాగంగా వివిధ వార్డుల్లో పర్యటించిన నర్సింగరావు అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్నటువంటి ఆరు గ్యారెంటీ స్కీముల విషయంలో అధికారులు ఎలాంటి ఆలసత్వం వహించరాదని ముఖ్యంగా మండల,మున్సిపల్ స్థాయి అధికారులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నర్సింగరావు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, కాంగ్రెస్ నాయకులు నేమూరి భూమయ్య,వీరవత్తిని దశరథం, ఐండ్ల గణేష్, రిజ్వాన్,గంగన్న,చిట్యాల లక్ష్మీనారాయణ,సదుల వెంకటస్వామి,బన్న రాజేష్,జాగిలం భాస్కర్,మ్యాదరి లక్ష్మణ్,రాజు,తదితరులు ఉన్నారు

## దళారీ వ్యవస్థ బందయింది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రజా పాలన కార్యక్రమం తీసుకరావడం జరిగిందని కావున ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కొడిమ్యాల మండలంలోని పలు గ్రామాలలో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏ సంక్షేమ పథకాలు ప్రారంభించిన కలెక్షన్లు,కమిషన్లు లేదా పెద్ద నాయకుల అడుగులకు మడుగులు ఒత్తిన వారికే సంక్షేమ పథకాలు అందించారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి దళారి వ్యవస్థకు తావులేదని ఎవరైనా మా నాయకుల పేరు మీద వసూళ్ళకు పాటుపడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. అనంతరం కొడిమ్యాల ఎంపీడీఓ అఫిసులో 34 మంది కల్యాణ లక్ష్మి లబ్దిదారులకి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీ లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు అదికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న విగ్రహ ఆవిష్కరణలో బిజెపి నాయకురాలు బోగ శ్రావణి

**సూర్య జగిత్యాల అర్బన్**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి నేతన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం శాలపల్లి గ్రామంలో శాలపల్లి భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నేతన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి పాల్గొని నేతన్నల విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

## కోరుట్ల అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి

### - సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల అభివృద్ధికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు . శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 5 ,20 ,22 వార్డుల్లో జరిగినటువంటి సభలో పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుచు గతంలో జువాడి రత్నాకర్ రావు హయాంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కాకుండా ఇన్ని సంవత్సరాలు గాఎన్నికైన నాయకులు ప్రభుత్వం ఏమాత్రం కోరుట్ల ను పట్టించుకోలేదని కానీ ఇకముందు అలా కుదరదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిందని ఇకనుండి అభివృద్ధి పరుగు ఎత్తుతుందని ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించాలని జువ్వడి కృష్ణారావు కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు పట్టణ కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్, లక్ష్మీనారాయణ స్వామి, దశరథం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం కమ్మనూరు గ్రామంలో 58 లక్షలతో పునః నిర్మిస్తున్న లిఫ్ట్ పనులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుక్రవారం పరిశీలించి, రేకులపల్లి గ్రామంలో 70 లక్షలతో పునః నిర్మించిన లిఫ్టును ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ రామచందర్రావు, మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సర్పంచులు మరియా రాజేశం, లక్ష్మీ అశోక్ ,ఎంపీటీసీ రమ రమేష్, ఉప సర్పంచులు అంజన్న, స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు తాటి రామయ్య రాజన్న,నాయకులు వెంకటేష్ యాదవ్,మండల పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు,మండల యూత్ అధ్యక్షులు రాంచంద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శి అజిత్ రావు,అనిల్,రాజేష్, డి ఈ చక్రు నాయక్, ఏ ఈ శ్రీనివాస్ ,మండల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారుమల్లను పరిశీలించిన వ్యవసాయ అధికారి జ్యోతి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల లో మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి శుక్రవారం రోజు వరి నారుమల్లను పరిశీలించడం జరిగింది. చలి తీవ్రత అధికంగా ఉన్నందున నారుమడు లను రక్షించేందుకు ప్రతిరోజు రాత్రి నారుమడి లో ఉన్న నీటిని తీసివేసి ఉదయం మళ్ళీ కొత్తగా నీరు పెట్టాలని తెలపడం జరిగింది. జింకు లోప నివారణకు జింకుసల్ఫేట్ 2గ్రాములు/లీటర్ నీటికి కలిపి స్ప్రే చేసుకోవాలని తెలపడం అయినది.అలాగే మొగి పురుగు నివారణకు నారు పీకే వారం రోజుల ముందు క్యార్బొఫ్యూరాన్ 3%+% గుళికలను చల్లుకోవటం వలన నాటు వేసిన తర్వాత మొగిపురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చును అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూజూ% లు మంజుల, శ్రీనివాస్రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రం లోని రైతు వేదికలో మండలానికి చెందిన 14 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 14 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. అంతకుముందు రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను శాలువా తో సత్కరించి,శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే డి సిసి జిల్లా సభ్యులు రాంచందర్ రావు,జిల్లా రైతు బందు సమితి సభ్యులు కోలుముల రమణ,సర్పంచ్ శిల్ప రమేష్,మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్,నాయకులు ముక్క వెంకటేష్ యాదవ్,ఉప సర్పంచ్ హరీష్, సర్పంచులు, ఎంపీటీసీ లు,ప్రజా ప్రతినిదులు, నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరణ

**సూర్య ఎండపల్లి**



కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీల అమలులో భాగంగా ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎండపల్లి మండలంలోని గుడిసెల పేట, పాత గూడూర్ గ్రామంలో విశేష స్పందన లభించింది. ప్రభుత్వాధికారులు అన్ని దరఖాస్తుల స్వీకరిస్తామని మీరు వరుసగా దరఖాస్తులు ఇవ్వాలని కోరారు అలాగేదరఖాస్తుల స్వీకరణకు ప్రజాపాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగనుండగా రెండవ రోజు దరఖాస్తులు సమర్పించేందుకు జనాలు బారులుదీరారు. దరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డులు జతపరిచి కౌంటర్లలో అందజేశారు. గుడిసెల పేట గ్రామంలో ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ్ కుమార్, ఆర్ ఐ కరుణాకర్, వైస్ ఎంపీపీ ముస్కు కవిత, కార్యదర్శి వార్డు మెంబర్ సుందర్, వినోద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**



మండలంలోని నక్కలపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలు మహిళల కే ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, గ్రామ సర్పంచ్ మొగిలి శేఖర్, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, సత్యనారయణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు.

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం రూపకల్పన చేశామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం ములసాల లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభల్లో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పలువురి నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. 6 గ్యారంటీల్లో ఇప్పటికే ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మధుసూధన్ శర్మ, ఎంపీడీఓ రాజు, ఎంపిఓ సుదర్శన్, ఎలక్ట్రిసిటీ ఏఈ కోటేశ్వర్ రావు, సర్పంచ్ ఎలగందుల శంకరయ్య, ఏపీఎం దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కట్కూరి సుధాకర్ రెడ్డి, ఉప్పు రాజు, పూదరి మహేందర్, కడార్ల శ్రీనివాస్, పాగాల శ్రీకాంత్, అమిరిషెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.




## అప్పుల పాలయ్యాం...పదవీ కాలం పెంచండి

### -కలెక్టర్ కు సర్పంచ్ ల విన్నపం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పదవి కాలం పెంచాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు సర్పంచ్ లు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. 02.02.2019 న సర్పంచ్ ల పదవి కాలం ప్రారంభం అయినప్పటి నుండి ఎంపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వలన 10 నెలల పాటు చెక్ పవర్ ఇవ్వనందున కాలం వృధా అయ్యిందనీ పేర్కొన్నారు. కరోనా వలన 2 సంవత్సరాల పాటు కాలం వృధా అయ్యిందని, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి నిధులు (ఎస్.ఎఫ్.సి) 14 నెలలు గా జమ కాలేదని, కేంద్ర ఆర్థిక నిధులు ( సి.ఎఫ్.సి) అడపా దడపా జమ అవ్వడం జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున సర్పంచ్ లకు ఆర్థికం గా బాగా నష్టం జరిగిందని,అప్పుల పాలు అయ్యి ఆర్థికంగా నష్టపోయామన్నారు.. గతంలో 01.04.1994 నుంచి 31.03.1996 వరకు అప్పటి సర్పంచ్ లకు పదవి కాలం 2 సంవత్సరాలు పెంచి పర్సన్ ఇంచార్జ్ గా పదవి కల్పించారని తెలిపారు. కావున బిల్లు లు వచ్చేవరకు పదవి కాలం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ లు గంట పద్మ వెంకట రమణ రెడ్డి, పాశం ఓదేలు,బొల్లపల్లి శంకర్ గౌడ్,కొండ వెంకటేష్,బుర్ర పద్మా శంకర్,కొండవేన. ఓదేలు,పల్లె.ప్రతిమ పీవీరావు, నీలం,సరిత,బడికల విజయ శ్రీనివాస్,గాజుల ప్రశాంతి,దేవునూరి రజిత శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి బిజెపి పార్టీ ఎంపీ టికెట్ కోసం అగ్ర నాయకత్వానికి దరఖాస్తు చేసుకున్న బూడిద తిరుపతి

**సూర్య మంథని**



బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి తన అనుచరులతో కలిసి నిన్న రాత్రి హైదరాబాదు లోని కొంగరకలాన్ లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సారథ్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, మంథని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రు పట్ల సునీల్ రెడ్డితో పాటు బిజెపి జాతీయ అగ్ర నాయకులందరినీ కలిసి బిజెపి పార్టీ ఎంపీ టికెట్ కొరకు దరఖాస్తు ఇచ్చారు. బిజెపి పార్టీ అధిష్టానం ఈసారి మారుమూల ప్రాంతమైన మంథని నియోజక వర్గానికి ఎంపీగా అవకాశం కల్పించాలని తనకు పార్టీ టిక్కెట్ కేటాయిస్తే పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్లో కాషాయ జెండా విజయ బావుటా ఎగుర వేస్తానని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల పైన తనకు పూర్తి అవగాహన ఉందని, 25 సంవత్సరాల కాలం పాటు మందమర్రి లో పుట్టి పెరిగానని సింగరేణి కార్మికుని బిడ్డగా కార్మిక క్షేత్రంలో కార్మికులు మరియు వ్యవసాయ ఆధారిత క్షేత్రంలో రైతులు, ప్రజలు యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, గతంలో వామపక్ష విద్యార్థి సంఘంలో రాష్ట్ర స్థాయి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని సమరశీల పోరాటాలు నిర్వహించా అన్నారు. అంతేకాకుండా మంథని నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును తూచ తప్పకుండా పాటించి ప్రజా సమస్యల పై ప్రజా పోరాటాలు చేశానని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నమ్ముకున్న నాయకుని కోసం నిజాయితీగా పనిచేశానని గత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుండి ఒకసారి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని బిజెపి పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఈసారి పెద్దపల్లి ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని బూడిద తిరుపతి తెలిపారు

## ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న అధికారికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మీనారాయణ ని లైన్స్ క్లబ్-సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తూ మంచి పేరు వచ్చిందని, లైన్ డైరెక్టర్ గా కూడా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలలో కూడా లక్ష్మీనారాయణ పాల్గొంటారని లైన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య, కొంకపోచయ్య, శ్రావణ్ కుమార్, బాబురావు, అశోక్, సంపత్ పాల్గొన్నారు

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం నుండి రాంనగర్ కు వెళ్లే రహదారి మధ్యలో గల మిషన్ భగీరథ పైప్ లైన్ కు సంబంధించి వాల్ పగిలింది. మట్టిని చదును చేస్తున్న ట్రాక్టర్ ఈ వాల్ పై వెళ్లడంతో పగిలినట్టు సమాచారం. దీంతో రోడ్డు మొత్తం బురదమయం అయింది.

## ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

### - సర్పంచ్ సముద్రాల రమేష్

### - స్పెషల్ ఆఫీసర్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్

**సూర్య ముత్తారం**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజల వద్దకే పాలన, అభయ హస్తం, ఆరు గ్యారెంటీల అమలుకై చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ రమేష్ తో కలిసి అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా సంబంధిత అధికారులు దరఖాస్తు పత్రాలను సిద్ధం చేశారు. ఈ మేరకు గ్రామాల్లోని ఆరు గ్యారంటీలు, అభయ హస్తం లాంటి పథకాలకు అర్హులైన ప్రతి పౌరులు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని అధికారులు సూచించారు. కాగా ఈ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని దరఖాస్తులను అందజేశారు. గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనేదే ఈ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ వేణుమాధవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎస్ పి కాల్వ మరమ్మతులకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎస్సారెస్పీ కాలువ మరమ్మతులకు ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక దృష్టి సారించినట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తెలిపారు. మండలంలోని ఇదిలాపూర్ గ్రామము నుంచి పెద్దపల్లి మండలం గుర్రం పల్లె వరకు ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి డి 83 22 ఆర్ ఉపకాల్వ మరమ్మతులు చేయించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే విజయరమణారావు సంబంధిత అధికారులను కాల్వ పరిశీలించాలని ఆదేశించడంతో డి 22 ఆర్ కాలువను సంబంధిత ఎస్సారెస్పీ అధికారులతో పరిశీలించామని సారయ్య గౌడ్ తెలిపారు. కాలువ నీరు రైతులకు అందించేందుకు సంబంధిత ఎస్సారెస్పీ అధికారుల ప్రతిపాదనలను సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన కాల్వ పనులు చేపట్టి గుర్రం పల్లె నుంచి ఇదిలాపూర్ వరకు ఎస్ఆర్ఎస్పీ కాలువ నీరు అందించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారు అన్నారు. కాల్వ మరమ్మతులు చేపట్టి కిందిస్థాయి లో ఉన్న ఇదిలాపూర్ వరకు సాగునీరు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులు సంపత్ ,సురేందర్, గణేష్, తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి ఖలీముద్దీన్ ,మాజీ సర్పంచ్ అల్లముల రాజన్న అరికటి సదయ్యతో పాటు పాలువురు రైతులు ఉన్నారు.



## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మెట్ల పూజ.. అగ్నిగుండాలు

**సూర్య మంథని**



స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో స్వామి వారికి 18 మెట్ల పూజను, దీక్షా పరులకు అగ్నిగుండాల కార్యక్రమాన్ని గురువారం అర్థరాత్రి వరకు వైభవంగా నిర్వహించారు. కేరళకు చెందిన సంజీవ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరుడు, శ్రీ శివుడు, శ్రీ విష్ణువు, శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆనంతరం తాంత్రిక విధానంలో ఆలయం ముందు భాగంలో ఉన్న స్వామి వారి 18 మెట్లను ప్రత్యేకంగా ఆలంకరించి పూజలు చేశారు. ఒక్కోక్క మెట్టుకు ఒక్కో విధంగా తాంత్రిక పూజలను సంజీవ నంబూద్రి గురుస్వామి నిర్వహించారు. ఈ సమయంలో స్వామి వారి శరణ గోష మిన్నంటింది. ఆనంతరం ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహించి దీక్షా పరులు, భక్తులు భక్తి పారవస్యంలో అలరాడారు. ఆలయ ప్రాంగణంలో అగ్ని గుండంలోని నిప్పులపై దీక్షా పరులు నడుచుకుంటూ వెళ్లి శ్రీ అయ్యప్ప స్వామిపై ఉన్న తమ అచెంచెల విశ్వాసాన్ని చాటుకున్నారు. స్వామి యే శరణం అయ్యప్ప అంటూ దీక్షా పరులు శరణగోషతో అగ్ని గుండాలపై నడుస్తుంటే భక్తులు ఆసక్తిగా తిలకించి స్వామి శరణ గోషను ఆలపించారు. ఆనంతరం దీక్షా పరులు, భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. అర్ధరాత్రి వరకు ఆలయ ఆవరణలో ఆధ్యాత్మిక శోభతో అయ్యప్ప స్వామి మెట్ల పూజ, దీక్షా పరుల అగ్ని గుండాలు కన్నుల పండువగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, నిర్వాహకులు, దీక్షా పరులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో చీకురాయి ఎంపీటీసీ, బీజేపీ రూరల్ అద్యక్షుడు మేకల రాజేశ్వరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్లను బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. క్యాలెండర్లు విడుదల చేసి పార్టీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిలారపు పర్వతాలు, దాడి సంతోష్, కె.సురేష్, పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, వేల్పుల సత్యం, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రమేష్, గుడ్ల సతీష్, మధు, పిట్ట వినయ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

## -ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వదలిలేదు
## -మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నామని బాధపడుతున్న ప్రజలు
## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**
బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, కేసీఆర్ పై పచ్చి అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతో ప్రజలను అయోమయానికి గురిచేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని విశ్వం కమ్యూనిటీ హాల్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, రామగుండం తాజా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తో కలిసి మాట్లాడారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చే వరకు వదిలిపెట్టేది లేదని అన్నారు. కేసిఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దిగ్విజయంగా



అమలు చేయడం జరిగిందని, ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని పదవుల కోసం పనిచేసే వాళ్ళం తాము కాదని, పదవి ఉన్నా లేకున్నా తెలంగాణ ప్రజలకోసమే తాము పని చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికులకు కేసీఆర్ అనేక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెగించి కొట్లాడిన తాము తెలంగాణ ప్రజల సంక్షేమం, బంగారు భవిష్యత్తు కోసం ప్రతిపక్షంగా కొట్లాడుతామని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దని, కేసిఆర్, కేటీఆర్ తో పాటు తాము అండగా ఉంటామని కొప్పుల ఈశ్వర్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ అముల నారాయణ, కార్పోరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్ కల్వచర్ల కృష్ణ వేణీ, దాతు శ్రీనివాస్, ముదాం శ్రీనివాస్, బాదే అంజలి, జనగామ కవిత సరోజిని, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు దివాకర్, రామగుండం నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, తస్నింభాను, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిటి.స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, కౌశిక హరి, జె.వి.రాజు, కలువల సంజీవ్, గోపు అయులయ్య యాదవ్, మాదాసు రామమూర్తి, కౌటం బాబు, పీచర శ్రీనివాస్, తోడేటీ శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, గాధం నందు, నారాయణదాసు మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరు ఆరు గ్యారెంటీ క్కై దరఖాస్తు చేసుకోవాలి

### - ఎమ్మార్వో కిసన్

**సూర్య కోరుట్ల రూరల్**



మహిళలందరు ఆరు గ్యారెంటీ కై దరఖాస్తు చేసుకోవాలి ఎమ్మార్వో కిసన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలనలో భాగంగా మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం కల్లూరు గ్రామ పంచాయతీ లో ప్రారంభించిన కోరుట్ల ఎమ్మార్వో ఈ కిషన్ గ్రామ సర్పంచ్ వన తడుపుల అంజయ్య. ఈ సందర్భంగా ఎమ్మార్వో కిసాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పై గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ జనవరి ఆరవ తారీకు వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశం గ్రామ ప్రజలకు వినిపించడం జరిగింది , ఈ కార్యక్రమం లో ఎంపిటిసి లత వార్డు సభ్యులు ఉప సర్పంచ్ అలాగే వివిధ శాఖల నుండి హాజరైన అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ నీరజ కార్యదర్శి ప్రశాంత్. స్పెషల్ ఆఫీసర్. రాజేందర్ కాన్స్టేబుల్ రాజయ్య, ఏపిఎం శంకర్ ఉపాధి హామీ మమత, ప్రథమ చికిత్స కొరకై రజిత తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పై ఖమ్మంపల్లిలో అవగాహన

**సూర్య ముత్తారం**
ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు తెలియజేసేలా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమాన్ని పోస్ట్ ఆఫీస్ అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల ప్రయోజనాలు ప్రధాని మోడీ హామీలపై ప్రచార వాహనం గ్రామపంచాయతీకి చేరుకోగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన క్యాలెండర్ ను అధికారులు ఆవిష్కరించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్, ఇన్ స్పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్, పోస్ట్ మాస్టర్ రవికుమార్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే వివిధ పథకాలపై సంకల్ప యాత్రలో భారత దేశ తపాలా శాఖ కు సంబంధించిన వివిధ స్కీముల సేవలపై వివరించారు. ఆర్డి, టి డి, ఎస్ఎస్ఏఎంఎస్ఎస్సి, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా జరిగే డిజిటల్ లావాదేవీలు, ఆధార్ అప్డేషన్, పిఎం కిసాన్ డబ్బులు, ఎంఆర్ఈజిఎస్ డబ్బులు, పోస్ట్ ఆఫీస్ ద్వారా పొందడం వినియోగదారులు లబ్ధి పొందే పథకాల సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సియర్ జి రాజు, బిపిఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.



## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

### - చైర్ పర్సన్ గందె రాధిక

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వం పతీష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రవ ంంను ప్రజలందరు సద్విని యోగం చేసుకుని లబ్ది పొందాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన సభలలో ఆమె పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి జనవరి 6 వరకు 1, 3, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29 వార్డులలో మరియు ప్రతిరోజు మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 2, 4, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28, 30వ వార్డులలో నాలుగు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మహాలక్ష్మీ పథకము, రైతు భరోసా పథకము, ఇందిరమ్మ ఇండ్ల పథకము, గృహజ్యోతి పథకం, చేయూత పథకాలలో లబ్ది పొందడానికి ఆయా వార్డుల ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. అదే విధంగా శుక్రవారం 4 గంటల వరకు హుజురాబాద్ పురపాలక సంఘంలోని మొత్తం 30 వార్డులలో కలిపి 2,242 దరఖాస్తులను స్వీకరించినట్లు చైర్ పర్సన్ రాధిక, కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజు, హుజురాబాద్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీధర్, ప్రజా పాలన కార్యక్రమ ప్రత్యేక అధికారి పద్మావతి, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర శాఖల అధికారులు, హుజురాబాద్ పురపాలక సంఘ వార్డు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసంతృప్తి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావుపేట గ్రామం లో శుక్రవారం రోజు ప్రజా పాలన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ధరకాస్తు చేసుకున్న లబ్ధిదారులు సభ కార్యక్రమం లో లేకపోవడం తో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అక్కడ ఉన్న అధికారులను ఆరా తీయగా ఉదయం ఎనమిది గంటలకు కార్యక్రమం ను ప్రారంభించి ధరకాస్తులు తీసుకున్నామని అదికారులు సమాధానం చెప్పారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరవుతున్నారు. అని మీకు తెలుసి కూడా మీరు ఎలా కార్యక్రమం ను ప్రారంభించారు. అని అడిగారు. ఎమ్మెల్యే పాల్గొన్న తరువాత కార్యక్రమం కు సంబంధించిన ముఖ్యమంత్రి సందేశం ను ప్రజా పాలన కార్యక్రమం నియోజక వర్గం ఇంచార్జీ శ్రీనివాస్ రావు చదివి వినిపించారు.ముఖ్యమంత్రి సందేశం చదివి ప్రజలకు వివరించిన తరువాత కార్యక్రమం ప్రారంభించాలి కాని మీరు ఎలా కార్యక్రమం మేము రాక ముందు చేశారు. అని తన అసహనం ను వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంకా అదికారులు ప్రభుత్వం మారింది అనే విసయాన్ని గుర్తుంచుకోవాలి గతంలో జరిగిన విధంగా చేస్తా అంటే కుదరదు అని అదికారులను హెచ్చరించారు.

## కారు-బైక్ ఢీ ఇరువురికి గాయాలు

**సూర్య ధర్మపురి**



మండల కేంద్రంలోని హెచ్.పి పెట్రోల్ బంక్ ముందు శుక్రవారం కారు బైక్ ను ఢీ కొట్టడంతో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అనిల్ కుమార్, ఖయ్యాం అలీలు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తులు వెంకటేష్, దినేష్ గా స్థానికులు గుర్తించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## పద్మశాలీలు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించవచ్చు

### - సామాజికవేత్త హెచ్.సి.ఎల్ సీనియర్ డైరెక్టర్ వెంకట్

**సూర్య, హుజురాబాద్:**



రాష్ట్రంలోని పద్మశాలీలందరూ పార్టీలకతీతంగా ఐక్యంగా ఏకమై బరిలో నిలిస్తే ఏదైనా సాధించవచ్చునని సామాజికవేత్త ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ హెచ్.సి.ఎల్ సీనియర్ డైరెక్టర్ సబ్బని వెంకట్ అన్నారు. హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామంలో భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నేతన్న విగ్రహం ఏర్పాటు చేయగా దానిని జై తెలంగాణ జిల్లా నాయకురాలు బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ భోగ శ్రావణి, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో పద్మశాలీలు ఐక్యంగా ఉండకుండా వివిధ పార్టీల పేరుతో పోటీ చేయడమే గాక, ఐక్యంగా లేకపోవడంతో ఒకే చోట ఇద్దరు, ముగ్గురు బరిలో నిలుస్తుండడంతో విజయం సాధించలేకపోతున్నారని అన్నారు. ఏ ప్రభుత్వమొచ్చిన పద్మశాలీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే కానీ పద్మశాలీల కోసం ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను, పద్మశాలీలను ఆదుకునేందుకు ప్రత్యేక పథకాన్ని ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకొని నేత కార్మికుల మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా నేతన్న విగ్రహ దాత గ్రామ సర్పంచ్ కోడిగుటి శారద ప్రవీణ్, పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ దేవాలయ నిర్మాణం కోసం రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, రాష్ట్ర కార్యనిర్వహణాధికారి కొమ్ముటిపెల్లి సదానందం, గ్రామ ఎంపీటీసీ గద్దల లలిత జయరాజ్, సభ అధ్యక్షుడు రాష్ట్ర నాయకుడు జడల చిరంజీవి, పద్మశాలి సంఘం జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు వేముల యాదగిరి, ఉపాధ్యక్షుడు రాజేందర్, కృష్ణ హరి, పద్మశాలి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### - అడిషనల్ కలెక్టర్ పి గౌతమి

**సూర్య కోనరావుపేట**



ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ పి గౌతమి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రజలు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 6 కౌంటర్లు మాత్రమే ఉన్నాయని మహిళలకు ఇబ్బంది కలుగుతుందని, నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల గురించి అడిషనల్ కలెక్టర్ ను అర్జీదారులు కోరగా ... రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఇబ్బంది లేకుండా మరో కౌంటర్ ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు,సర్పంచ్ గున్నాల అరుణ, ఎంపీఓ రాజు,స్థానిక నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తులు మొత్తం 926 స్వీకరణ

**సూర్య, శంకరపట్నం**
శంకరపట్నం మండల పరిధిలోని అంబాల్ పూర్ గ్రామంలో 280, దరఖాస్తులు, ఆముదాలపల్లి గ్రామంలో 356 దరఖాస్తులు, చింతగుట్ట గ్రామంలో 147 దరఖాస్తులు, అర్కండ్ల గ్రామంలో146 దరఖాస్తులు, మొత్తం 926 దరఖాస్తులు శుక్రవారం తహశీల్దార్ జోగినిపల్లి అనుపమ, ఎంపీడీవో శ్రీవాణి లు దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బషిరుద్దీన్, కరెంట్ ఏఈ సంపత్ రెడ్డి, ఏఈఓ లు సుమలత, గ్రామ సర్పంచులు ముంజ వసంత, వెంకటేశం, గ్రామాల కార్యదర్శులు రవీందర్, ఏఎన్ఎంలు కనక లక్ష్మి, అంగన్వాడి టీచర్లు సుభద్ర, రాజేశ్వరి, ఆశ లక్ష్మి, కారోబార్లు లింగమూర్తి, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ -సిరిసిల్ల జర్నలిస్టులకు ఆరు మాసాల్లో ఇండ్ల పట్టాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతామని, పట్టాలు రాని జర్నలిస్టులకు పట్టాలు ఇప్పించడంతోపాటు జర్నలిస్టులు అందరికీ ఇండ్ల నిర్మాణానికి ఆరు మాసాలలోపు పరిష్కరించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లను ప్రెస్ క్లబ్ పాలకవర్గం, సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని అధికారంలోకి రాకముందే హామీ



ఇచ్చామని గుర్తుచేశారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇంటి స్థలాలతో పాటు ఇండ్లను కూడా ప్రభుత్వం నిర్మించి ఇస్తుందని హామీ ఇచ్చారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉండి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్, ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీణ్ కుమార్, రఘు,రాపెల్లి భాస్కర్, కాయితి మహేందర్,సీనియర్ జర్నలిస్టులు కరుణాల భద్రాచలం, తడుక విశ్వనాథం, టివి నారాయణ, రాపెల్లి సంతోష్ కుమార్, ఊరడి మల్లికార్జున్, రాచ లక్ష్మణ్, మిట్టపల్లి కాశీనాథ్, కాంబోజి ముత్యం, మేడి కిషన్, ప్రెస్ క్లబ్ పాలకవర్గం సభ్యులు అల్లే రమేష్, నాయిని బాబు, రాజా రమేష్, అన్సర్ అలీ, దయానంద్, శిరీష తదితరులు పాల్గొన్నారు.






## చదువు లేకున్నా నంబర్ వన్ స్థానంలో ఉన్న వ్యక్తి మార్తాండ రావు

**-మాజీ ఎంపీ వినోద్ కుమార్**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మార్తాండరావు స్మారక క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరింనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు దేహ దారుఢ్యన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. స్నేహభావం సైతం పెరుగుతుంది అని అన్నారు . చెన్నాడి మార్తాండ రావు కష్టజీవి అని ఎన్నో కష్ట నష్టాలు ఓర్చి మంచి ఉన్నత స్థానాన్ని సంపాదించాడని కొనియాడారు. చదువు లేకున్నా నెంబర్ వన్ స్థానంలో ఉన్న వ్యక్తి మార్తాండ రావు అని విద్యార్థులు కూడా వారు అనుకున్న గోల్ ను చేరుకునేందుకు ఎన్ని కష్టాలు వచ్చినా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వాలీబాల్ పోటీలో ప్రథమ స్థానం షాత్రాజ్ పల్లి జట్టు కబడ్డీ పోటీలో బోయినపల్లి జట్టు ప్రథమ స్థానాల్లో విజయం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సర్పంచులు గుంటీ లతాశ్రీ, జోగినపల్లి ప్రేమ్ సాగర్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా మార్తాండ రావు ట్రస్టు చైర్మన్ చెన్నాడి రాజ్యలక్ష్మి, జోగిని పల్లి సంపత్ రావు, కిమ్స్ విద్యా సంస్థల అధ్యక్షులు పేరాల రవీందర్రావు, డాక్టర్ మాధవి, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు చెన్నాడి అమిత్ కుమార్, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, ఎంపీటీసీ సంభ బుచ్చమ్మ,విద్యార్థిని విద్యార్థులు నాయకులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి 50కేజీల బియ్యం అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన అరెళ్ల మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యం అందచేశారు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు ధుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లద్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వనం రామచంద్ర రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు తోగిరి చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు అద్దూరి శ్రీకాంత్, అద్దూరు ప్రవీణ్, రామిల్ల మనోహర్,తాంద్ర ప్రవీణ్, ఈర్ల పవన్,అక్కపాక రమేష్ ,ఆరేళ్ల కళ్యాణ్,ఈర్ల నారాయణ,రామిల్ల ఓదెలు,అసం పవన్,అటుక పురం సన్నీ మరియు లద్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు పేదలకు చేరుతాయి

**- మంథని ఎంపీపీ**

**సూర్య మంథని**

తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీపీ కొండ శంకర్ అన్నారు ఎంతో వ్యూహాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మంథని మండలంలోని రచ్చపల్లి, గుమ్మునూరు, మైదుపల్లి, గాజులపల్లి, గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులతో కలిసి రెండవ రోజు నిర్వహించారు. అనంతరం ప్రజల వద్ద నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు దంపతులు, ఎమ్మార్వో రాజయ్య, ఏవో శ్రీకాంత్, ఎం పి ఓ ఆరిఫ్, మరియు అన్ని శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాల్వల వెంట మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సారెస్పీ కాల్వల వెంట కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల పరిధిలోని డి 86, డి83 కాలువల వెంట సాగునీరును చివరి భూములకు అందించడానికి కాలువల వెంట పర్యటించినట్లు మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్ తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే విజయ రమణారావు ఎస్సారెస్పీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వారబంధి కాకుండా నిరంతరాయంగా 12 రోజులు నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా కాలువల్లోని చెత్తాచెదారాన్ని, బండరాళ్లను తీసివేసి శుభ్రం చేసినట్లు తెలిపారు. పై బాగా నగల రైతులు చివరి భూములకు సాగునీరు వెళ్ళేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. రైతులు అధైర్య పడవద్దని చివరి ప్రాంత భూములకు నీరందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మాజీ సర్పంచ్ ఎండీ కలీమోద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏం డి సజ్జు తదితరులున్నారు.

## బాధితురాలిని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**సూర్య ముత్తారం**



అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ధామ స్వామి కూతురు దామ అలేఖ్య అనారోగ్యంతో కరీంనగర్ అపెక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉండగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బాధితురాలిని పరామర్శించి డాక్టర్ తో మెరుగైన వైద్యం అందించాలని కోరిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ

## సుగుణాకర్ రావు పై గొప్ప మనసును చాటుకున్నాడు ఓ నిరుపేద వికలాంగులు ఓదెల నరేష్

**సూర్య బోయిన్పల్లి**



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ సుగుణాకర్ రావు మీద ప్రేమ అభిమానంతో గొప్ప మనసుతో వారికి ఫోన్ చేసి కరీంనగర్ లోని జ్యోతి నగర్ లో వారి నివాసం కి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న స్వామి 2024 క్యాలెండర్ తో పాటు స్వామివారి వస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందజేసిన వికలాంగుడు ఓదెల నరేష్



## రామాలయం వరకు అయోధ్య రామ మందిర అక్షింతల శోభయాత్ర నిర్వహించారు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలానికి చేరుకున్న శ్రీ రామ మందిర అక్షింతలు మండల కేంద్రం లోని రామాలయం వరకు అయోధ్య రామ మందిర అక్షింతల శోభయాత్ర నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను కళశాలను నుండి బోయినపల్లి ఊరి చివర నుండి రామాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఇట్టి ఊరేగింపు కార్యక్రమంలో గుడి రవీందర్ రెడ్డి, గుంటి శంకర్ ,ఉదారి నరసింహ చారి, బొజ్జ ప్రభాకర్, మెరుపుల గంగాధర్, దూస కిషోర్, బోయిని ఎల్లేష్ యాదవ్, శ్రీపతి శ్రీనివాస్, కన్నం సాగర్, వాసాల శ్రీనివాస్, దూస మల్లేశం తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన నూ ప్రారంభించిన నర్సింగారావు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బెజ్జరాపు నిశాంత్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగరావుని శాలువాతో నిశంత్ సత్కరించారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన వారు వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామరాజయ్య, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ అబ్దుల్ హఫీజ్, కొత్త ప్రేమ్, తుమ్మనపల్లి రాంప్రసాద్ కంబ సురేష్ అవుట్ల లక్ష్మణ్, ఇల్లెందుల రాజు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నపేట విండో చైర్మన్ పై అవిశ్వావం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ దాసరి చంద్రారెడ్డిపై శుక్రవారం మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాస నోటీసు ఇచ్చారు. సహకార జిల్లా అధికారి శ్రీమాలకు అవిశ్వాస నోటీసు అందించారు. తెలంగాణ సహకార చట్టం - 1964 ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అవిశ్వాసం నోటీసు ఇచ్చిన వారిలో వైస్ చైర్మన్ చింతపండు సంపత్, ఆరె తిరుపతి, గండు వెంకటేష్, చింతపండు మల్లయ్య, సోమ చంద్రయ్య, ఎల్లంకి స్వామి, మొలుమూరి గోపాల్, తాడిశెట్టి సదయ్య, కొత్త వెంకటమ్మ, లోకిని శారద ఉన్నారు.

# అభివృద్ధి విషయంలో ఎలాంటి అనుమానాలు, ఆందోళన వద్దు

## -జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తాం -అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్ళు.

## - ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

విద్యా,వైద్యం,సాగునీరు,రోడ్లు,వంతెనలు ఇలా అన్ని రంగాల పై ప్రత్యేక దృష్టి పెట్టి కార్మిక, కర్షక, ధార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలందరికీ మేలు జరిగేలా చూస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం వేదికగా భరోసా నిచ్చారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త ఆలోచనతో ముందుకెళ్లే





క్రమంలో ప్రభుత్వం కొలువుదీరిన మొదటి వారం రోజుల్లోనే ప్రజలకు ఉపయోగకరమైన ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు. అదే విధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీ ల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామనీ తెలిపారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఉచితంగా దరఖాస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఒకే దరఖాస్తులలో ఆరు స్కీం లకు దరఖాస్తు చేసుకోవచ్చుననీ తెలిపారు. ఆనివార్య కారణాల వలన ఈ రోజు దరఖాస్తు ఇవ్వలేని వారు ఈ నెల 6 వ లోగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు. మహిళా, మైనార్టీ,రైతు,బిసి,దళిత డిక్లరేషన్ లో పేర్కొన్నట్లు 100 రోజుల్లో అర్హులకు 6 గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు. 95 శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ది చేకూరుతుంద న్నారు. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటి పరిష్కారం కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారనీ ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజ లు సంపూర్ణ సహకారం అందించాలనీ కోరారు.

**-దరఖాస్తులు సరిపడా అందుబాటులో ఉంచాలి**

ప్రజా పాలన సదస్సులలో ప్రజలకు దరఖాస్తులు సరిపడా అందుబాటులో ఉంచాలనీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఒకరోజు ముందు గానే అన్ని కుటుంబాలకు దరఖాస్తులు అందజేయాలని చెప్పారు.కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు శంకరయ్య ,కౌన్సిలర్ లు, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫాసత్ అలి బేగ్ పాల్గొన్నారు.



# యువత మన దేశ సంస్కృతి సాంప్రదాయలను కాపాడాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మనదేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు (యువ కళాకారుల ఎంపిక ) పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతు యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతో గానో దోహదపడ తాయన్నారు. కళాకారులు మన జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలోకి తీసుకు వెళ్లాలని చెప్పారు, దేశానికి యువత వెన్నెముక అని యువత తలుచుకుంటే సాధించనది ఏమి లేదని, యువత చేతులోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. స్వామి వివేకానందుని ఆశయాలను,ఆదర్శాలను యువత మరువ రాదని అన్నారు.జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజావీరు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జాతీయస్థాయిలోకి పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి యువజన సంఘాల ప్రతినిధులు మెమొంటో జ్ఞాపిక ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది.అనంతరం జిల్లా యువ కళాకారు ఎంపిక పోటీలను కలెక్టర్ తిలకించారు.ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డ్ గ్రహీత రెండ్ల కళింగ శేఖర్, రాష్ట్ర యువజన అవార్డ్ గ్రహీత సత్తినేని శ్రీనివాస్, పల్లవి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వొడ్నాల రాజు, యువజన ప్రతినిధులు బోనాల సంపత్, సంగం రాధాకృష్ణ ,జల్లోజు శ్రీనివాస్, అఫ్రోజ్ న్యాయ నిర్ణేతలు,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీడబ్ల్యు స్కీమ్ అగ్నిమాపక కేంద్రాన్ని పునరుద్ధరించండి

## - సీఎం రేవంత్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల నియోజక వర్గంలోని బీర్పూర్, రాయికల్ సీ పీ డ బ్ల్యు స్కీమ్ లు పునరుద్ధరించడం తో పాటు రాయికల్ మండల కేంద్రంలో అగ్ని మాపక కేంద్రాన్ని పునరుద్ధరించేందుకు రు.5 కోట్లు నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. 2004-2009 మధ్యకాలంలో జగిత్యాల రాయికల్ బీర్పూర్ ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతానికి శుద్ధి చేసిన నీరు సరఫరా చేసేందుకు సిపిడబ్ల్యూ స్కీం ఏర్పాటు చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు అందిస్తామని అప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధిచేసిన నీరు సరఫరా చేసే సిపిడబ్ల్యూ స్కీం లను మూసివేశారు. ఇటు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీరు సరఫరా చేయక పోవడంతో, అటు సిపిడబ్ల్యు స్కీమ్ మూసివేయడంతో ప్రజలు తాగునీటి కోసం డబ్బా నీళ్లు కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దశాబ్ద కాలంగా సిపి డబ్ల్యూ స్కీం నిలిచిపోవడంతో యంత్ర సామాగ్రి ఫిల్టర్ బెడ్లు అన్ని మూలనపడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు శుద్ధి చేసిన నీరు అందించేందుకు మూసివేయబడిన సిపిడబ్ల్యూ స్కీములు పునరుద్ధరనకు జగిత్యాల మండలం 150 లక్షలు రాయికల్ మండలం 150 లక్షలు బీర్పూర్ మండలం 190 లక్షలు అవసరమవుతాయని ప్రాథమిక అంచనాలు రూపొందించామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి వివరించారు. గతంలో రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రంతో రాయికల్ బీర్పూర్



సారంగాపూర్ మల్లాపూర్ తదితర మండలాల్లో అగ్నిమాపక ప్రమాదాలను నియంత్రించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉండేది. రాయికల్ అగ్ని మాపక కేంద్రాన్ని నిలిపి వేయడం తో జగిత్యాల అగ్నిమాపక కేంద్రానికి 40 - 50 కిలోమీటర్ల పరిధిలో విస్తరించబడిన గ్రామాల్లో ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు జగిత్యాల అగ్నిమాపక కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. రాయికల్ మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు కావలసిన అన్ని సదుపాయాలు ఉండడంతో పాటు స్థానికులు కూడా సహకరిస్తారని, రాబోయే వేసవిలో అగ్ని ప్రమాదాల నుండి నివారణకు తక్షణమే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల నియోజకవర్గం లో సిపిడబ్ల్యూ స్కీం పునరుద్ధరించేందుకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేయడంతో పాటు రాయికల్ లో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరగా, సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.

# ప్రజా పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు

## -అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీ పథకాలు అమలు

## - ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునేలా అధికారులు చొరవ చూపాలి

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలుచేయనున్న ఆరు గ్యారంటీ పథకాల ప్రయోజనాలను అర్హులైన పేదవారందరికీ వర్తింపజేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,సంబంధిత అధికారులతో ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. పెద్దపెల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించి ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ డొంకెన విజయ మొగిలి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అందుతాయని అర్హులైన వారు తప్పనిసరిగా గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబం దరఖాస్తులు చేసుకునే బాధ్యత ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులదేనన్నారు. జనవరి 6 వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆరు గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం





జరుగుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామన్నారు. మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని హుస్సేన్ మియా వాగు పరివాహ ప్రాంత రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. హుస్సేన్ మియా వాగులోకి నీటినీ విడుదల చేసి పంటలు కాపాడుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ,తాహాసిల్దార్ జాహేద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన్ చారి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,ఎంపీటీసీ కొల్లూరి రమా రాయమల్లు, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఉప సర్పంచ్ బోడకుంట తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్,నాయకులు ఎండి సజ్జు, ఎండి ఖలీముద్దీన్, ఆరేల్లి రమేష్, గాజుల మోహన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన ఆరోగ్యారంటీలను నెరవేరుస్తాం

**-ఏఐటియుసి, టీబీజీకేఎస్ రెండు ఒకటే అనేది తేటతెల్లమైంది ఐఎన్ టీయుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సమయంలో ఐఎన్ టియుసి ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను కార్మికులు తమకు గుర్తింపు హెూదాను ఇవ్వకపోయినప్పటికీ వాటి అమలుకు కృషి చేస్తామని ప్రాతినిధ్య కార్మిక సంఘమైన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా ఆరు ఏరియాలో ఐఎన్ టియుసి కి ఓట్లు వేసి గెలిపించిన కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాము ఓడిపోయిన ఏరియాలలో ఓటమికి గల కారణాలపై సమీక్ష జరిపి భవిష్యత్తులో ఆ తప్పిదాలు జరగకుండా చూసుకుంటామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో వారి అనుబంధ కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, సింగరేణి



కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రెండు ఒకటేనని తాను మొదటి నుండి చెప్పడం జరిగిందని, ఎన్నికల సమయంలో ఆ రెండు యూనియన్లు కలిసి పోటీ చేయడం అక్రమ సంఘాల కలయిక అని ఆరోపించారు. రెండు బలమైన కార్మిక సంఘాలు కలిసి ఐఎన్ టియుసి ని ఓడించడం జరిగిందని, అయినప్పటికీ కార్మికుల సమస్యలు హక్కుల సాధన కోసం తాము ముందుండి పోరాడుతామని, ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన ఆరోగ్య లను కూడా అమలుకు కృషి చేస్తామని జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు. కార్మికులకు నష్టం జరిగే నిర్ణయాలు, సంస్థకు నష్టం జరిగే తప్పుడు ఆలోచనలు ఇకపై సింగరేణిలో ఉండవని, కార్మికుల గౌరవాన్ని కాపాడుతామని, రాజకీయ జోక్యాన్ని కూడా పూర్తిగా నివారిస్తామని తెలిపారు. మెడికల్ అన్ ఫిట్ కు సంబంధించిన వ్యవహారంలో కార్మికుల పెద్ద మొత్తంలో ఆర్థికంగా నష్టపోతున్నారని, అవసరమైతే మెడికల్ పాలసీని మార్చి కార్మికులు ఆర్థికంగా నష్టపోకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఐఎన్ టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, పి.ధర్మపురి, ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్, ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ నాయకులు దేవులపల్లి రాజేందర్, కృష్ణ, మల్లికార్జున్ , బ్రాంచ్ నాయకులు సాగర్, పోలు మహేష్ బాబు, బేబీ శీను, రామారావు, దేవేంద్ర చారి, జన్ను మహేష్, సంపత్, శ్రీకాంత్, సోమేశ్, రమేష్, రాజయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పౌర హక్కుల దినోత్సవం

**సూర్య, శంకరపట్నం**

ఈనెల 30వ తేదీన శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం జరుగుతుందని తహశీల్దార్ జోగిని పల్లి అనుపమ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, హాజరుకావాలని కోరారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు దుద్దేనపల్లి బాలిక ఎంపిక

**సూర్య, శంకరపట్నం**



సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి అజయ్ - ప్రవళిక ల కూతురు తాళ్లపల్లి చైత్ర గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు తాళ్లపల్లి చైత్ర ఎంపికయ్యారని తండ్రి తాళ్లపల్లి అజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. జమ్మికుంటలోని కాకతీయ స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న చైత్ర ఈ నెల 24న హైదరాబాద్ లోని భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కు చోటు సంపాదించారని తెలిపారు. ఈ సందర్భంగా చైత్ర చదువుతున్న కాకతీయ స్కూల్ యాజమాన్యం అధ్యాపకులు, మిత్రులు, బంధువులు చైత్రను అభినందించారు. ఉద్యోగరీత్యా చైత్ర అమ్మానాన్న జమ్మికుంటలో ఉంటున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**-మామిడిపల్లిలో పల్లె దవాఖానా ప్రారంభం**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**



ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన పల్లె దవఖానను జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీ లను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననిన్నారు. పల్లె దవఖానను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వంద పడకల ఆసుపత్రిలో సాంకేతిక విధానంతో కూడిన మిషనరీస్ అందుబాటులోకి తెచ్చి పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డకే ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం ఏర్పడిందని అన్నారు.మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి నూతనంగా 4 హెల్త్ సెంటర్లను నిర్మించడం జరిగిందన్నారు.కేసీఆర్ నాయకత్వం లో గత ప్రభుత్వం విద్య ,వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్య వైద్యం, ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సర్పంచ్ కొక్కుల భారతి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు,సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,నాయకులు రాంరెడ్డి, కచ్చకా యలఎల్లయ్య,గొట్టే రుక్మిణి ,తాళ్ళపల్లి ప్రభాకర్, మల్లారెడ్డి, వైద్య సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

కరీంనగర్ - వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామం సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వినోద్ (24) అనే వ్యక్తి మృతిచెందగా ఓం ప్రకాష్ (30) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు పట్టణ సీఐ బొల్లం రమేష్ శుక్రవారం తెలిపారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మీర్జాపూర్ జిల్లా అంగకలను చెందిన వీరిద్దరూ నూతన రహదారి పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. వీరు మండలంలోని సింగాపూర్ శివారులో నివాసము ఉంటున్నట్లు వివరించారు. వీరి స్వగ్రామం నుంచి మరో ఏడుగురు పనులకు కోసం ఇక్కడికి వస్తున్నారని, వారిని తీసుకువచ్చేందుకు వీరిద్దరూ కలిసి గుత్తేదార్ ద్విచక్ర వాహనంపై హుజురాబాద్ కు వచ్చినట్లు చెప్పారు. అప్పటికే రోడ్డు నిర్మాణం కంపెనీ వాహనంలో సదురు కూలీలు వస్తున్నారని తెలుసుకొని అదే ద్విచక్ర వాహనంపై వీరు తిరిగి సింగాపూర్ వైపు వస్తుండగా ఎదురుగా గుర్తుతెలియని వాహనం డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఢీ కొట్టినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జు అయినది. వినోద్ అక్కడికక్కడే మృతిచెందగా ఓం ప్రకాష్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న సిఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ స్పష్టం చేశారు.



## రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికైన రాయికల్ కళాకారులు.

**సూర్య,రాయికల్**

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో జానపద బృంద గానంలో రాయికల్ మండల కళాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి,రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికయ్యారు.జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి రాయికల్ మండల నుంచి రేలా రేలా టీం జానపద గ్రూప్ సాంగ్ లో రాయికల్ మండల కళాకారులు నలువాల రాము,ఆదినేని రజనీకాంత్,ఉప్పుగండ్ల సాయిరాజ్ ఎంపికయ్యారు.కాగా ఇట్టి కళాకారులను జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ అభినందించారు.

## భూ తగాదాలో ముగ్గురికి జీవిత ఖైదు

**సూర్య, రాయికల్**

భూ తగాదా కేసులో కోర్టు ముగ్గురికి జీవిత ఖైదు విధించినట్లు రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు ఆయన వివరాల ప్రకారం 2019 జనవరి నెల లో రాయికల్ మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన పుల్ల గంగ మల్లయ్య ను భూ తగాదాలు మనసులో పెట్టుకొని,అదే గ్రామానికి చెందిన పుల్ల లస్మయ్య,పుల్ల మహేష్ మరియు పుల్ల గంగవ్వ లు గొడ్డలి,ఇనుప కడ్డీ తో దాడి చేయగా,గంగ మల్లయ్య చనిపోయాడని,మృతుని భార్య పుల్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అప్పటి రాయికల్ ఎస్సై కరుణాకర్, జగిత్యాల రూరల్ సీఐ రాజేశ్ దర్యాప్తు చేయగా,శుక్రవారం జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన సీఐ రాజేష్ ని, పీ పీ మల్లికార్జున్,కోర్టు కానిస్టేబుల్స్ రామక్రిష్ణ,కిరణ్ లను జిల్లా ఎస్పీ అభినందించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ పై అవిశ్వావం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ దాసరి చంద్రారెడ్డిపై శుక్రవారం మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాస నోటీసు ఇచ్చారు. సహకార జిల్లా అధికారి శ్రీమాలకు అవిశ్వాస నోటీసు అందించారు. తెలంగాణ సహకార చట్టం - 1964 ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అవిశ్వాసం నోటీసు ఇచ్చిన వారిలో వైస్ చైర్మన్ చింతపండు సంపత్, ఆరె తిరుపతి, గండు వెంకటేష్, చింతపండు మల్లయ్య, సోమ చంద్రయ్య, ఎల్లంకి స్వామి, మొలుమూరి గోపాల్, తాడిశెట్టి సదయ్య, కొత్త వెంకటమ్మ, లోకిని శారద ఉన్నారు.





## నూతన గృహప్రవేశానికి చల్మెడ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం సుద్దాల ఎంపీటీసీ కాసావేణి మమత మహేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు.వీరి వెంట ఎంపీపీ చంద్రయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీటీసీ చారి, బిఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, వంగపల్లి శ్రీనివాస్,కచ్చకాయల మహేష్ ఉన్నారు

## గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదించిన శాన్విక రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రజలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన అతిధి బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి కూతురు శాన్విక రెడ్డి ఇటీవల గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదించుకుంది. శాన్విక రెడ్డి తన గురువు జక్క శ్రీకృష్ణ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి భరతనాట్యంలో మెలకువలు నేర్చుకుంటుంది. కాగా ఇటీవల తన మిత్ర బృందంతో కలిసి హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య పోటీలలో పాల్గొంది. ఈ నృత్య పోటీల్లో శాన్విక రెడ్డికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుకు ఎంపిక అయింది. శాన్విక రెడ్డి గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించడం పట్ల మండల ప్రజలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న అధికారికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మీనారాయణ ని లైన్స్ క్లబ్-సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తూ మంచి పేరు వచ్చిందని, లైన్ డైరెక్టర్ గా కూడా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలలో కూడా లక్ష్మీనారాయణ పాల్గొంటారని లైన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, డాక్టర్ శరణ్య, కొంకపోచయ్య, శ్రావణ్ కుమార్, బాబురావు, అశోక్, సంపత్ పాల్గొన్నారు.